ANN తెలుగు

Follow: @ANNTELUGU

REGISTERED NUMBER: APTEL/2014/58382

12-07-2025

# మహా పత్రిక

తిరుపతి, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 219 పేజీలు-04 వెల-రూ.6

PUBLISHED FROM TIRUPATI | HYDERABAD శనివారం WWW.EPAPER.MAHAADAILY.COM



## బీసీ రిజర్వేషన్లు రాహుల్ రేవంత్ ఘనతే

### కాంగ్రెస్ జెండా మోసిన వారికి పదవులు

పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే అవకాశాలు వస్తాయి

ఆదిలాబాద్ లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

**ఆదిలాబాద్, మహా:** కాంగ్రెస్ జెండా మోసిన వారికి తప్పకుండ పదవులు వస్తాయని.. ఇందుకు తానే ఉదాహరణ అని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. జిల్లా కు సంబంధించి పార్టీ పదవులు గతంలో ఢిల్లీ నుంచి వచ్చేవని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని పేర్కొన్నారు. మిగతా 3లో

**టాప్ న్యూస్**

### కవితను చూసి జనం నవ్వుకుంటున్నారు



- బీసీ రిజర్వేషన్లు ఆమెకు ఏం సంబంధం?
- మేం చేసిన పనికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటి?
- కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని కవిత బీసీ పాట
- మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్

03

### జాగృతి విజయమే



- మా ఒత్తిడి వల్లే బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హర్షం
- రైల్ రోకో వాయిదా

02

### చేతులు జోడించి వేడుకుంటున్నా..



- బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవద్దు
- దీనిపై ఎవరూ రాజకీయం చేయకుండా సహకరించాలి
- ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు కీలక వ్యాఖ్యలు

02



### ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

వివరాలు 2లో



### సీఎం రేవంత్‌కు బీసీ సంఘాల కృతజ్ఞతలు

- ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో సీఎంను కలిసిన బీసీ నేతలు
- బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం

వివరాలు 3లో



### జనాభా పెరుగుదలకు నూతన పాలసీ

- ముగ్గురు పిల్లలను కంటే దేశభక్తులు అనే పరిస్థితి ఉంది
- ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు
- సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

వివరాలు 2లో



### పవర్ షేరింగ్ ఏమీ లేదు

- అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నాం
- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు
- రోహిత్ వేముల ఆత్మహత్యకు రామచందర్ రావే కారణం
- బాధ్యులపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తారా?
- త్వరలోనే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తాం
- చిట్ చాట్ డిప్యూటీ సీఎం భట్టి సంచలన వ్యాఖ్యలు

వివరాలు 2లో

# మోదీ.. దిగిపో

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలపై దేశవ్యాప్త చర్చ

సెప్టెంబర్ 17న మోదీ రిటైర్మెంట్ ప్రకటన ఉంటుందా?

75 ఏళ్ళు రాగానే ఎవరైనా రిటైర్మెంట్ తీసుకోవాలన్న ఆర్ఎస్ఎస్ చీఫ్

మోదీని ఉద్దేశించే.. ఆ ప్రకటన అంటున్న రాజకీయవర్గాలు

*ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీనిపై కాంగ్రెస్ స్పందిస్తూ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది. మోదీని ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొంది. గత కొంతకాలంగా సెప్టెంబర్ 17న మోదీ రిటైర్మెంట్ పై చర్చ జరుగుతుండగా, మోదీనే కొనసాగాలనుకునేవారు.. నిబంధన కొనసాగించాలనేవారు ఇరువైపులా ఉన్నారు. మోహన్ భగవతే కాదు.. ఇటీవల కాలంలో చాలామంది నేతలు రిటైర్మెంట్ అంశాన్ని గుర్తుచేస్తున్నారు. తాజాగా కేంద్రం హోంమంత్రి అమిత్ షా కూడా తాను రిటైరయ్యాక ఏం చేస్తానో కూడా చెప్పడం వెనుక ఉద్దేశం ప్రధాని రేసులో తాను ఉన్నానన్న పరోక్ష సంకేతమేనన్న చర్చ జరుగుతోంది.* - మహా, ఢిల్లీ



02





Arun Singh
National General Secretary

भारतीय जनता पार्टी
Bharatiya Janata Party

Letter No. GS HQ/5/1035

Dated : 11.07. 2025

To,

Shri T. Raja Singh Lodh, MLA
Telangana Legislative Assembly,
13-2-292/7, Near Jali Hanuman Temple,
Aaramghar Colony, Dhoolpet
Hyderabad-500 006 (TS)

Namaskar,

This is reference to you letter No. 1041 Dated 30th June, 2025 written to Shri G. Kishan Reddy ji, President, BJP Telangana State regarding your resignation from the party.

The aforesaid letter has been brought to the notice of Hon'ble National President Shri Jagat Prakash Nadda ji. The contents mentioned by you are irrelevant and do not match to the functioning, ideology and principles of the party.

As per the direction of Hon'ble National President Shri Jagat Prakash Nadda, I do convey that your resignation has been accepted with immediate effect.

(Arun Singh)
National General Secretary &

# రాజాసింగ్.. వెళ్ళిపో

## రాజీనామా ఆమోదించిన నడ్డా

లేఖ విడుదల చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

హిందూత్వ ఎజండాను వదిలేది లేదన్న రాజాసింగ్

**ఢిల్లీ, మహా :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా లేఖను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. ఇటీవల ఎమ్మెల్యే పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు రాజాసింగ్ ప్రకటించగా, దీనిని వెంటనే హైకమాండ్ కు పంపిన రాష్ట్ర నాయకత్వం ఇక ఈ గోల తమకు వదిలించమని రిక్వెస్ట్ చేసింది. బీజేపీలో రెబల్ ఎమ్మెల్యేగా ముద్రపడ్డ రాజాసింగ్ గత కొద్దిరోజులుగా పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల సమయంలో గత నెల 30 వ తేదీన నామినేషన్ వేసేందుకు పార్టీ కార్యాలయానికి వచ్చిన తనను కొందరు అడ్డుకున్నారని.. దీంతో పార్టీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీకి, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని, తన రాజీనామా లేఖలను రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి ఇచ్చినట్లు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలోనే రాజాసింగ్ ప్రకటించి మీకూ, మీ పార్టీకి ఓదండం అని వెళ్ళిపోయారు. అంతేకాకుండా బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు నియమకంపై రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు 15 రోజుల తర్వాత బీజేపీ జాతీయ నాయకత్వం దీనిపై దృష్టి సారించింది. మిగతా 2లో

## గోషామహల్‌కు బైపోల్ ఖాయమా?

2023లో జరిగిన ఎన్నికల్లో రాజాసింగ్ బీజేపీ టికెట్ పై పోటీ చేసి గెలిచారు. ప్రస్తుతం ఆయనను పార్టీ నుంచి బీజేపీ అదినాయకత్వం సస్పెండ్ చేయడంతో అనర్హత వేటు పడే అవకాశాలున్నాయి. అయితే పార్టీ ఒంటెత్తు పోకడలను సహించలేక పార్టీకి, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసిన అధిష్టానం స్పీకర్ కు లేఖ రాసి రాజాసింగ్ ఎమ్మెల్యే సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరితే ఆయన పదవి కోల్పోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర పార్టీకి రాజీనామా చేసిన రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిచండంతో పాటు పార్టీ గత అధ్యక్షుడికి రాజీనామా పత్రాన్ని అందించారు. రాజాసింగ్ రాజీనామా పత్రాన్ని పార్టీ అధ్యక్షుడు స్పీకర్ కు పంపిస్తే రాజాసింగ్ కు పదవీ గండం ఉండటం ఖాయమన్న ప్రచారం జోరందుకుంది. ఈ నేపథ్యంలో రాజాసింగ్ ఎమ్మెల్యే పదవిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# అన్నాచెల్లెల్ల చెరోదారి

## బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ పై బీఆర్ఎస్ తీరు

### రేవంత్ నిర్ణయంపై కవిత హర్షం.. కేటీఆర్ సమరం

**హైదరాబాద్, మహా:** స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కోటా అమలు దిశగా రేవంత్ సర్కార్ ముందడుగు వేయడంతో పాటు 42శాతం బీసీ రిజర్వేష్లతోనే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించగా, దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. తమ విజయమేనని చెప్పుకున్నాయి. మరోవైపు బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందంటూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్లు నిర్వహించడంతో పాటు నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు. నిరసనలు చేస్తున్న పలువురు కార్యకర్తలను కూడా అరెస్ట్ చేశారు. దీంతో కేటీఆర్



నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించగా, కవిత మాత్రం తన ఒత్తిడి నిరసనల వల్లే బీసీ రిజర్వేషన్ల నిర్ణయానికి ప్రభుత్వం దిగివచ్చిందని పేర్కొంది.

## ఆరుసార్ల కేబినెట్ ఆమోదం

- కాళేశ్వరంపై సీఎం చెప్పినవన్నీ అసత్యాలే
- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన హరీశ్ రావు
- రచ్చ కాదు.. దమ్ముంటే అసెంబ్లీ పెట్టు
- నీ ఇష్టమున్న డేట్ డిసైడ్ చెయ్.. ఆరోజే వచ్చి చర్చిస్తాం
- మైక్ కట్ చేయొద్దు.. వాయిదా వేసుకొని పారిపోవద్దని సీఎంకు ఛాలెంజ్

2లో



### గ్రామానికి పాలనాధికారి నియామకం!

- ప్రతి మండలానికి 4-6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు
- నక్షా కోసం 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీసర్వే చేశాం
- రెవెన్యూ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రివ్యూ

వివరాలు 3లో

# తెలంగాణలో దూసుకుపోతున్న నిర్మాణరంగం

## పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం

### కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం

యువ సివిల్ ఇంజినీర్లు వినూత్నంగా ఆలోచించాలి

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మహా :** ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, కర్బన ఉద్గారాల పెరుగుదల తదితర ఎన్నో సమస్యలకు పర్యావరణహిత నిర్మాణాలు పరిష్కారం చూపుతాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందని, ఈ ప్రయాణంలో భాగస్వామ్యం కావాలని సివిల్ ఇంజనీర్లను కోరారు. మూడున్నరేళ్లలో 5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు పంపిణీ చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్(హైదరాబాద్) సెంటర్ ఆధ్వర్యంలో రాయదుర్గంలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో "నెక్స్ట్ జెన్ హైరైస్ బిల్డింగ్స్



(అడ్వాన్స్మెంట్స్ ఇన్ కాంపోజిట్ & స్టీల్ స్ట్రక్చర్స్)" అనే అంశంపై నిర్వహించిన రెండ్రోజుల జాతీయ సదస్సును శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. మిగతా 2లో

# మోదీ.. దిగిపో

**ఢిల్లీ, మహా :** ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. దీనిపై కాంగ్రెస్ స్పందిస్తూ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది. మోదీని ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొంది. గత కొంతకాలంగా సెప్టెంబర్ 17న మోదీ రిటైర్మెంట్ పై చర్చ జరుగుతుండగా, మోదీనే కొనసాగాలనుకునేవారు.. నిబంధన కొనసాగించాలనేవారు ఇరువైపులా ఉన్నారు. మోహన్ భగవతే కాదు.. ఇటీవల కాలంలో చాలామంది నేతలు రిటైర్మెంట్ అంశాన్ని గుర్తుచేస్తున్నారు. తాజాగా కేంద్రం హోంమంత్రి అమిత్ షా కూడా తాను రిటైరయ్యాక ఏం చేస్తానో కూడా చెప్పడం వెనుక ఉద్దేశం ప్రధాని రేసులో తాను ఉన్నానన్న పరోక్ష సంకేతమేనన్న చర్చ జరుగుతోంది. ప్రధాని మోదీ, మోహన్ భగవత్ ఇద్దరికి సెప్టెంబర్‌లో 75 ఏళ్లు నిండుతాయి. అంతేకాదు వీరిద్దరి పుట్టినరోజులకు కేవలం ఆరు రోజులు మాత్రమే తేడా. పాపం ప్రధానమంత్రి, ఎంత గొప్పగా దేశానికి తిరిగి వచ్చారో. సెప్టెంబర్ 17 ఆయనకు 75 ఏళ్లు నిండుతాయని తిరిగి రాగానే ఆర్ఎస్ఎస్ అధినేత గుర్తు చేశారు అంటూ కాంగ్రెస్ సీనియర్ నేత జై రాం రమేష్ ట్వీట్ చేశారు.

**తాజా వ్యాఖ్యలకు ఎంతో ప్రాధాన్యం**

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్)ను భారతీయ జనతా పార్టీకి మాతృ సంస్థగా పరిగణిస్తారు. ప్రధాని మోదీ, మాజీ ప్రధాని వాజ్‌పేయి సహా బీజేపీలోని చాలా మంది నేతలు గతంలో ఆరెస్సెస్‌లో పని చేసిన వారే. బీజేపీకి మార్గనిర్దేశం చేసే ఆరెస్సెస్.. సిద్ధాంతపరంగానే కాకుండా సంస్థాగతంగానూ ఎంతో మద్దతునిస్తుంది. ఎన్నికల్లో బీజేపీ విజయం వెనుక ఆరెస్సెస్ ఎంతగానో శ్రమిస్తుంది. బీజేపీ విధానాల్లోనూ, నాయకుల ఎంపికలోనూ ఆరెస్సెస్ ప్రభావం ఉంటుంది. బీజేపీ కీలక నేతలు సైతం చాలా విషయాల్లో ఆరెస్సెస్ సూచనలను పరిగణనలోకి తీసుకుంటారు. అయితే మోదీ ప్రధానిగా పగ్గాలు చేపట్టాక ఈ పరిస్థితి కొంత మారిందని చెబుతారు. అయితే 2024 ఎన్నికల్లో బీజేపీ సొంతంగా అధికారంలోకి రాలేకపోవడంతో.. తిరిగి ఆ పార్టీపై ఆరెస్సెస్ పట్టు సాధించిందని, పార్టీ నియామకాల్లోనూ సంఘ్ గ్రీన్ సిగ్నల్ తప్పనిసరిగా మారిందనే చర్చ నడుస్తోంది. మహారాష్ట్ర, ఢిల్లీ విజయాల్లో ఆర్ఎస్ఎస్ వ్యూహాలు, కార్యాచరణే కీలకమయ్యాయి. ఆ తర్వాత జరిగిన ప్రతీ నియామకం వెనుక ఆర్ఎస్ఎస్ ముద్ర స్పష్టం.

**మోహన్ భగవత్ వ్యాఖ్యలు**

మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఆరెస్సెస్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లేకు అంకితం చేసిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరైన మోహన్ భగవత్ మాట్లాడుతూ.. 75 ఏళ్లు వచ్చిన నాయకులు ఇతరులకు అవకాశం ఇచ్చేందుకు రిటైర్ కావాలని సూచించారు. ఈ సందర్భంగా మోరోపంత్ పింగ్లే గతంలో చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. 'ఎవరికైనా 75 ఏళ్లు వచ్చిన తర్వాత శాలువా కప్పి సత్కరిస్తే.. మీరు వృద్ధులు అయ్యారని.. పక్కకు తప్పుకుని ఇతరులను రానివ్వండి అని అర్థమని పింగ్లే చెప్పేవారు' అని ఆరెస్సెస్ చీఫ్ చమత్కారంగా చెప్పారు. ప్రధాని మోదీ 75వ ఏట అడుగుపెట్టబోతున్న తరుణంలో.. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అర్థంపై రకరకాలుగా విశ్లేషిస్తున్నారు. ఇవి ప్రధానిని ఉద్దేశించేనన్న చర్చ రాజకీయవర్గాల్లో ఉంది.



**రిటైర్మెంట్ అమిత్ షా వ్యాఖ్యల సంకేతం అదేనా?**

ఇటీవల అమిత్ షా చేసిన రిటైర్మెంట్ వ్యాఖ్యలు తీవ్ర ఆసక్తికరంగా మారాయి. 75 ఏళ్ల రిటైర్మెంట్ గురించి మోహన్ భగవత్ వ్యాఖ్యలు చేసిన అదే రోజు.. అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. పదవీ విరమణ తర్వాత తన ఆకాంక్షల గురించి ఒక కార్యక్రమంలో మాట్లాడారు. నేను రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత.. సేంద్రీయ వ్యవసాయం చేయాలని అనుకుంటున్నట్లు చెప్పారు. "నా సమయాన్ని వేదాలు, ఉపనిషత్తులు, సేంద్రీయ వ్యవసాయానికి కేటాయించాలని అనుకుంటున్నానని అమిత్ షా తెలిపారు. అయితే పదవీ విరమణ ఎప్పుడనేది మాత్రం స్పష్టం చేయలేదు. ఈ ఏడాది ఏప్రిల్‌లో అమిత్ షా 60 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. అయితే అమిత్ షా వ్యాఖ్యలు మోదీ రిటైర్మెంట్ ను గుర్తుచేయడమే కాక, పరోక్షంగా తాను ఆస్థానంలోకి వెళ్లాలన్న అభిలాష కూడా ఉందని రాజకీయ పండితులు గుర్తుచేస్తున్నారు. అయితే మోదీ ప్రణాళికలు, ఆర్ఎస్ఎస్ తుది ఆదేశాలు ఎలా ఉంటాయో మరో రెండు మాసాల్లో తేలిపోతుంది.

**మార్గదర్శక్ మండల్**

మోదీ ప్రధాని పదవి నుంచి తప్పుకుంటారనే ఊహాగానాలకు కారణం మోదీనే. మోదీ ప్రధాని కాగానే ఆర్ఎస్ఎస్ ను ఒప్పించి 75 ఏళ్లు దాటిన ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషి, జస్వంత్ సింగ్ వంటి సీనియర్ బీజేపీ నాయకులను గతంలో మార్గదర్శక్ మండల్‌కు పంపించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా అమిత్ షా ఉన్న సమయంలో.. 2014లో ఈ మార్గదర్శక్ మండల్ ఏర్పాటు చేయగా.. అద్వానీ, మనోహర్ జోషి, జస్వంత్ సింగ్ వంటి సీనియర్ నాయకులు ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని అందులో చేరిపోయారు. ఇపుడు మోదీ టైం ఆసన్నమైందన్న చర్చ ఉంది. మోదీ రిటైర్మెంట్ ప్రకటించకుంటే పార్టీలో మరో రకమైన విస్ఫోటనానికి అవకాశం ఉందన్న చర్చ ఢిల్లీ వర్గాల్లో జరుగుతోంది. నరేంద్ర మోదీ..75 ఏళ్లు నిండిన తర్వాత ప్రధాని పదవి నుంచి తప్పుకుంటారా లేదా అని ప్రతిపక్ష నేతలు చాలా కాలం నుంచే ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలోనే మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు.. వారికి ఒక బలమైన ఆయుధంగా మారాయి. ఎల్‌కే అద్వానీ సహా పలువురు బీజేపీ కురువృద్ధులను.. 75 ఏళ్లు నిండగానే నరేంద్ర మోదీ బలవంతంగా రాజకీయాల నుంచి రిటైర్ అయ్యేలా చేశారని.. ఇప్పుడు అదే రూల్ ఆయనకు కూడా వర్తిస్తుందా? అనేది వేచి చూడాల్సిందే అంటూ ఉద్ధవ్ ఠాక్రే శివసేన రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్ ఒకింత వ్యంగ్యంగా మాట్లాడారు. ఆచరణ లేని ప్రవచనం ఎప్పుడూ ప్రమాదకరమేనని.. కాంగ్రెస్ నాయకుడు అభిషేక్ మను సింఘ్వి పరోక్షంగా మోదీ రిటైర్మెంట్‌పై సెటైర్లు వేశారు.

**ఆరెస్సెస్‌లో 75 ఏళ్ల రూల్ ఉందా?**

75 ఏళ్లకు పదవి నుంచి తప్పుకోవాలనే నిబంధన ఆరెస్సెస్‌లో ఎక్కడా లిఖితపూర్వకంగా లేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే సంప్రదాయం ప్రకారం.. సీనియర్లు 75 ఏళ్ల తర్వాత తమ బాధ్యతలను జూనియర్లకు అప్పగించాలి అనేది ఉందని పేర్కొంటున్నారు. ఇది ఒక అప్రకటిత సంప్రదాయంగా బీజేపీలో కొనసాగుతోంది. అద్వానీ, జోషి వంటి వారిని మార్గదర్శక్ మండల్‌కు పంపిన తర్వాత ఈ చర్చ మరింత బలపడింది. బీజేపీ పార్టీ రాజ్యాంగంలో ఇలాంటి నిబంధన లేకపోయినా.. ఒక విధానపరమైన నిర్ణయంగా మాత్రమే కొనసాగుతోంది.

**బీజేపీ నేతలు ఏమంటున్నారు?**

75 ఏళ్లకు రిటైర్మెంట్ అనేది బీజేపీలో, ఆరెస్సెస్‌లో ఎక్కడా లేదని కమలం పార్టీ నేతలు చెబుతున్నారు. బీజేపీ రాజ్యాంగంలో పదవీ విరమణ నిబంధన లేదని.. 2023 మే నెలలోనే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. 2029 వరకు నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా నాయకత్వం వహిస్తారని తేల్చి చెప్పారు. పదవీ విరమణ పుకార్లలో ఎలాంటి నిజం లేదని.. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు అమిత్ షా తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా బీజేపీలో అలాంటి నిర్ణయం ఎప్పుడూ తీసుకోలేదని వెల్లడించారు. తాను బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కూడా అలాంటి నిర్ణయం లేదని తెలిపారు. ఒకవేళ అలాంటి నిర్ణయం తీసుకుని ఉంటే.. పార్టీ రాజ్యాంగంలో ఉండేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా అటల్ బిహారీ వాజ్‌పేయి 79 ఏళ్ల వరకు.. మొరార్జీ దేశాయ్ 83 ఏళ్ల వరకు ప్రధానిగా ఉన్నారని గుర్తు చేశారు.

# పవర్ షేరింగ్ ఏమీ లేదు

## అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నాం

- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు
- రోహిత్ వేముల ఆత్మహత్యకు రామచందర్ రావే కారణం
- బాధ్యులపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తారా?
- త్వరలోనే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తాం
- చిట్ చాట్ డిప్యూటీ సీఎం భట్టి సంచలన వ్యాఖ్యలు



**ఢిల్లీ, మహా:** కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ అంటూ ఏమీ లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందరం కలిసి టీం వర్క్ చేస్తున్నామని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో భట్టి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బీఆర్ఎస్ నేతల మాటలు మితిమీరి పోయాయి. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు.. జనాల్లోకి వెళ్లడం లేదు. రూ. రెండు లక్షలు దాటిన వారికి రుణమాఫీ చేయొద్దన్నది మా ప్రభుత్వ విధాన నిర్ణయం. రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేశాం.

**సన్నం బియ్యం సక్సెస్..**

సన్నం బియ్యం సక్సెస్ అయ్యింది. గతంలా పక్కదారి పట్టడం లేదు. ఉచిత బస్సుకు మహిళల నుంచి మంచి స్పందన ఉంది. మరో 3వేల బస్సులు కొనుగోలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తవుతుంది. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుంది. దీనికి సంబంధించిన పనులు కొనసాగుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుంది. తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ వచ్చే అవకాశం లేదు. సిగాచీ ప్రమాదంపై విచారణకు ఆదేశించాం. ఇటీవల జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ పీఏసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కేసీ వేణుగోపాల్ ప్రభుత్వ తీరుపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు' అని భట్టి విక్రమార్క తెలిపారు.

**వారికి బీజేపీ పదవులు ఇస్తుందా?**

హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భట్టి. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు.



## ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- తుంగతుర్తిలో ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**నల్లగొండ, మహా:** తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది.

# రాజాసింగ్.. వెళ్ళిపో

## రాజీనామా ఆమోదించిన నడ్డా

### లేఖ విడుదల చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

### హిందూత్వ ఎజండాను వదిలేది లేదన్న రాజాసింగ్

(మొదటిపేజీ తరువాయి)


అందులో భాగంగా రాజాసింగ్ రాజీనామాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదం తెలిపినట్లు లేఖను విడుదల చేసింది హైకమాండ్. అలాగే ఈ లేఖలో కీలక అంశాలను ప్రస్తావించారు బీజేపీ జాతీయ అధ్యక్షులు. ఇటీవల రాజాసింగ్ ప్రస్తావించిన విషయాలు అసంబద్ధమని.. పార్టీ పనితీరు, భావజాలం, సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయంటూ జేపీ నడ్డా లేఖలో పేర్కొన్నారు. రాజాసింగ్ రాజీనామాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు.

**హిందుత్వం కోసమే పనిచేస్తా**

ప్రస్తుతం అమర్ నాథ్ యాత్రలో ఉన్న రాజాసింగ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. హిందుత్వ భావజాలంతో ప్రజలకు సేవ చేయాలని బీజేపీలో చేరానని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు కార్యకర్తలు శ్రమిస్తున్నారని చెప్పారు. లక్షలాది బీజేపీ కార్యకర్తల బాధను ఢిల్లీకి తెలపలేకపోతున్నానని వివరించారు. పదవి, అధికారం కోసం బీజేపీకి రాజీనామా చేయలేదని వెల్లడించారు. తాను హిందుత్వం కోసమే పుట్టానని, చివరి శ్వాస వరకు హిందూత్వం కోసమే పనిచేస్తానని రాజాసింగ్ స్పష్టం చేశారు.

**కట్టర్ హిందువుగా గుర్తింపు**

రాజాసింగ్ కేవలం తెలంగాణలోనే కాకుండా దేశ వ్యాప్తంగా కట్టర్ హిందువుగా పేరు సంపాదించుకున్నారు. హిందువులపైనా, హిందూమతంపైనా, ధర్మపైన ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే స్పందించడం, అందుకు కారకులైన వారిపై ఘాటైన విమర్శలు చేయడం, ధర్మం కోసం పోరాటం చేస్తున్న వారిని ప్రోత్సహించడంతో ఆయనకు దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆయన రాజీ లేని పోరాటం చేశారు. అందులో భాగంగానే గతంలో తెలంగాణలో జరిగిన ఒక కార్యక్రమాన్ని అడ్డుకుంటానని శపథం చేసి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో బీజేపీ ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. హైదరాబాద్ నగరంలో బలమైన శక్తిగా ఎదిగిన ఎంఐఎంపై రాజీలేని పోరాటం చేయడంతో నగరంలోని వేర్వేరు పోలీసుస్టేషన్లలో ఆయనపై కేసులు కూడా నమోదయ్యాయి. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఆయనపై పీడీ చట్టం కూడా ప్రయోగించి జైల్లో పెట్టారు. తర్వాత కోర్టు నుంచి ఆయనకు రిలీఫ్ లభించింది.




# చేతులు జోడించి వేడుకుంటున్నా..

- బీసీ రిజర్వేషన్ల అమలును అడ్డుకోవద్దు
- దీనిపై ఎవరూ రాజకీయం చేయకుండా సహకరించాలి
- ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ విషయంలో పలు పార్టీలు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. దీంతో ఈ విషయమై ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ప్రతిపక్షాలను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాజకీయాలు వద్దు అన్న ఆయన.. పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించుకుని రిజర్వేషన్లు ఇచ్చుకోబోతున్నామని చెప్పారు. తెలంగాణలో స్థానిక సంస్థలకు 42 శాతం రిజర్వేషన్లకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'బీఆర్ఎస్ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారని ఆరోపించారు. గతంలో మంత్రులుగా పని చేసిన వారు కూడా ఈ విషయంలో తప్పుగా మాట్లాడుతున్నారన్నారు. చివరకు మధుసూధనాచారి వంటి వారు కూడా అలా మాట్లాడటం సరికాదన్నారు. 'చేతులు జోడించి వేడుకుంటున్నాను. రిజర్వేషన్ల అమలును అడ్డుకోవద్దు' అంటు వ్యాఖ్యానించారు.



**ఎవరూ రాజకీయం చేయకుండా..**

బీఆర్ఎస్ నాయకులు సాంకేతిక, న్యాయపరమైన అంశాలు తెలియకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో రిజర్వేషన్ల కోసం బీసీలు ఎన్నో దశాబ్దాలుగా ఉద్యమిస్తున్నారన్నారు. బీసీల ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తున్న వారిలో ఎక్కువమంది కాంగ్రెస్ నేతలే ఉన్నారన్నారు. బీసీ ఉద్యమానికి అండగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల వారు ఉన్నారన్నారు. బీసీ ఉద్యమం ఇతర కులాలకు వ్యతిరేకం కాదన్నారు. దశాబ్దాల బీసీల కల సాకారం అవుతున్న తరుణంలో ఎవరూ రాజకీయం చేయకుండా సహకరించాలని అన్ని పార్టీలను కోరారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీల తరఫున సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బీసీలు తమ రిజర్వేషన్లను వినియోగించుకుని రాజకీయంగా ఎదగాలని కోరారు.


# జనాభా పెరుగుదలకు నూతన పాలసీ

## ముగ్గురు పిల్లలను కంటే దేశభక్తులు అనే పరిస్థితి ఉంది

### ప్రపంచవ్యాప్తంగా జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు

### సీఎం చంద్రబాబు కీలక ప్రకటన

**అమరావతి, మహా:** ఒకప్పుడు ఒక్కరు లేదా ఇద్దరు చాలు అనేవారని, ఇపుడు ముగ్గురు అంతకుమించి పిల్లలు కన్నవారే దేశభక్తులని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. జనాభా పెరుగుదలకు మంచి పాలసీని తీసుకువస్తామని ఆయన తెలిపారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీ కి అనర్హులని చట్టాన్ని తీసుకు వచ్చామని, దానిని మారుస్తామన్నారు. జాయింట్ ఫ్యామిలీ కి అదనంగా రాయితీలతో కూడిన ఇళ్లని కట్టించేలా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. జనాభాను సానుకూల అంశంగా భావించే రోజులు వచ్చాయన్నారు. ప్రత్యుత్పత్తి రేటు 2.1 ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు 1.8 గా ఉంది.. ఇది మెరుగుపడాలన్నారు. గతంలో జనాభా ఎక్కువగా ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లని అన్నారు. నేడు జనాభా పెరుగుదలకు చాలా దేశాలు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయని తెలిపారు. గతంలో నేను కుటుంబ నియంత్రణను ప్రోత్సహించానని తెలిపారు. ఇప్పుడు నేనే జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



# తెలంగాణలో దూసుకుపోతున్న నిర్మాణరంగం

## పర్యావరణహిత నిర్మాణాలే పరిష్కారం

## కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలకు ప్రోత్సాహం

### యువ సివిల్ ఇంజినీర్లు వినూత్నంగా ఆలోచించాలి

### రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

(మొదటిపేజీ తరువాయి)

"2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ. 80,000 కోట్లకు పైగా ఆదాయాన్ని సమకూర్చింది. రాష్ట్ర సేవల స్థూల విలువ జోడింపులో ఇది 24.9 శాతం. ఈ గణాంకాలు తెలంగాణ నిర్మాణ రంగ ప్రగతికి నిదర్శనం" అని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. "ఇటీవల కాలంలో దేశంలోని అన్ని మెట్రో నగరాల్లో హైరైస్ భవన నిర్మాణాల సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది. మన హైదరాబాద్‌లో 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తున్న భవనాల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంది. మరో 250 భవనాల నిర్మాణం వివిధ దశల్లో ఉంది. ఇలాంటి తరుణంలోనే మనం పర్యావరణహితంగా అడుగులు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ తరహ భారీ భవనాల నిర్మాణంలో రీన్‌ఫోర్స్డ్ సిమెంట్ కాంక్రీట్ (ఆర్ సీసీ) నిర్మాణాలకు బదులుగా కాంపోజిట్ & స్టీల్ స్ట్రక్చర్స్ కు ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు. "కంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ వినియోగం వల్ల భవనం పూర్తయ్యేందుకు పట్టే సమయం 40 శాతం, భారం 30 శాతం తగ్గుతుంది. భూకంపాలను సమర్థవంతంగా తట్టుకోగలవు. నిర్మాణ సమయంలో వెలువడే కాలుష్యం తగ్గుతుంది. మరీ ముఖ్యంగా... పునర్వినియోగం వల్ల సర్క్యులర్ ఎకానమీ వృద్ధి చెందుతుంది" అని చెప్పారు. "తెలంగాణలో ఆవిష్కరణలు కేవలం మాటలకే పరిమితం కావడం లేదు. ఆచరణలోనూ చూపిస్తున్నాము. భావి తరాల కోసం కాంపోజిట్ స్టీల్ స్ట్రక్చర్స్ నిర్మాణాలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నాం. ఇందుకు నగరవాసులకు అందుబాటులోకి తెచ్చిన స్టీల్ వంతెనలు గొప్ప ఉదాహరణ. నిర్మాణ రంగంలో ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ వినియోగం, బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా నిర్మాణ అనుమతుల్లో వేగం, జవాబుదారీతనం, విశ్వాసాన్ని పెంపొందించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కాంపోజిట్ స్టీల్ హైరైజ్ డిజైన్‌పై జాతీయస్థాయిలో ఒకే రకమైన మార్గదర్శకాలు (కోడ్) తెచ్చేలా కేంద్రం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్)తో కలిసి పని చేస్తామన్నారు. సాంప్రదాయబద్ధంగా కాకుండా ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వినూత్నంగా ఆలోచించాలని, కొత్త ఆలోచనలను ప్రోత్సహించేందుకు మా ప్రభుత్వం ఎల్లపుడూ సిద్ధంగా ఉంటుందని యువ సివిల్ ఇంజనీర్లకు సూచించారు. స్మార్ట్ నగరాలు, స్థిరమైన గృహనిర్మాణం, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేరుస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ప్రతినిధులు ఎస్ జీఎస్ మూర్తి, మహేందర్ రెడ్డి, శేషాద్రి, కాశీరాం, నర్మదా, రమేష్, భీం రావు పాల్గొన్నారు.

# మా ఒత్తిడి వల్లే బీసీ రిజర్వేషన్లపై నిర్ణయం

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హర్షం
- రైల్ రోకో వాయిదా

# జాగృతి విజయమే

**హైదరాబాద్, మహా:** బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత తెలిపారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆమె చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి కార్యకర్తలు శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళులర్పించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పిన ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కవిత చెప్పారు.


**18 నెలలు ఎందుకు ఆగారు..**


ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు ఆమె తెలిపారు. అయితే తమకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయని, ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేసినట్లు తాము భావిస్తున్నామని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారని, రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా చాలా హక్కులు లభిస్తాయని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలని ఆమె నిలదీశారు.

**వారం రోజులు గమనిస్తాం..**

కేంద్రంలో అధికారంలో ఉన్నందున బీజేపీ అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదని, కానీ ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని అనుమానం వ్యక్తం చేశారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, బీసీ రిజర్వేషన్ల బిల్లును షెడ్యూల్ 9లో పెట్టాలని డిమాండ్ చేశారు. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని సూచించారు. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను క్షుణ్ణంగా గమనిస్తామని తెలిపారు. దీనిపై ముందుకెళ్లకపోతే కచ్చితంగా రైల్ రోకో చేపడతామని కవిత చెప్పారు.







# బీసీ రిజర్వేషన్లు రాహుల్ రేవంత్ ఘనతే

## కాంగ్రెస్ జెండా మోసిన వారికి పదవులు

### పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే అవకాశాలు వస్తాయి

### ఆదిలాబాద్ లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్

### ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని రత్న గార్డెన్ లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ కుమార్ యాదవ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ శ్రేణులు అభిప్రాయం మేరకే నిర్ణయం ఉంటుందని వెల్లడించారు. పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే తప్పకుండ అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు. సమయం వచ్చినప్పుడు అందరికి అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోపక్క ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వర్గం 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులు అమలుకు కేబినెట్ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం పనిచేస్తోందని కష్టపడి పనిచేస్తే పదవుల్లో అందరికి అవకాశం ఉంటుందని వివరించారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో నియోజకవర్గాల పునరవిభజనతో 153 వరకు పెరగనున్నాయని తెలిపారు. మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు ఉంటాయని తెలిపారు. మాజీ మంత్రి రామచంద్రా రెడ్డి ఆశీర్వాదం తో తాను యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గెలుపొందినట్లు గుర్తుచేశారు. అందరి ఆమోదం తోనే జిల్లా కమిటీ లో పదవులు ఉంటాయని చెప్పారు.

**ఎవరికీ పదవులు వచ్చినా సహకారం**
**అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి**


గత అసెంబ్లీ ఎన్నికల్లో చివరి వరకు పోరాడమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆ సమయం లో ఒక్కరు కూడా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం లేకున్నా ఏకంగా 50వేల ఓట్లు తెచ్చుకున్నానని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన అభ్యర్థులకు ఎప్పుడు కూడా ఈ స్థాయిలో ఓట్లు రాలేదని తెలిపారు. మరో పక్క లోక్ సభ ఎన్నికల్లోనూ 77వేల ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. మరి కొన్ని ఓట్లు వచ్చి ఉంటే ఎంపీ గా గెలిచే వాళ్ళమని పేర్కొన్నారు. పార్టీలో ఎక్కువ మంది ఉన్నా కొంత మందికే పదవులు వస్తాయని ఎవరికి వచ్చిన అందరూ సహకరించాలని కోరారు. ఓపిక తో ఉంటే పదవులు తప్పకుండ వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి**

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేయాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తహెర్ బిన్ హందన్ అన్నారు. నాయకులు, కార్యకర్త లు ఐక్యంగా ఉండి పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ను అమలు చేయడం హర్షనీయమన్నారు. ఈ సమావేశం లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, నరేష్ జాదవ్, నియోజకవర్గం ఇంచార్జిలు ఆడే గజేందర్, శ్యామ్ నాయక్, ఇంద్రకరణ్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గణేష్ రెడ్డి, పసుల చంటి, చరణ్ గౌడ్ పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ కు ఘన స్వాగతం

ఆదిలాబాద్ లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ నుకాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఘన స్వాగతం పలికారు. మావల వద్ద పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం అక్కడి నుంచి ద్విచక్ర వాహన ర్యాలీ గా సభా ప్రాంగణం వరకు నిర్వహించారు.



## రాహుల్ గాంధీ ప్లెక్సీకి పాలాభిషేకం

**రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ కేబినెట్ తీర్మానం చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం రత్న గార్డెన్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ప్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో రాజ్య సభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ తహెర్ బిన్ అహ్మద్,ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మావల వద్ద అనిల్ కుమార్ యాదవ్ కు కంది శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.**



# గ్రామానికి పాలనాధికారి నియామకం!

## ప్రతి మండలానికి 4-6 మంది లైసెన్స్డ్ సర్వేయర్లు

### నక్షా కోసం 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీసర్వే చేశాం

### రెవెన్యూ అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రివ్యూ

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పాలనాధికారి (జీపీవో), ప్రతి మండలానికి భూ విస్తీర్ణాన్ని బట్టి నాలుగు నుంచి ఆరుగురు వరకు లైసెన్స్డ్ సర్వేయర్లను నియమిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన అంశాలపైఅధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన శిక్షణ పొందిన లైసెన్స్డ్ సర్వేయర్లకు ప్రభుత్వం తుది పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. ఆ తర్వాత 28, 29 తేదీల్లో జేఎన్టీయూ ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్ పరీక్ష ఉంటాయని, ఆగస్టు 12వ తేదీన ఫలితాలు ప్రకటిస్తామని అన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 40 రోజుల పాటు అప్రెంటిస్ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. 'భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన సర్వేయర్లను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో లైసెన్స్డ్ సర్వేయర్ల కోసం దరఖాస్తులను ఆహ్వానించాము. ఇందుకు 10వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలివిడతలో 7వేల మందికి 33 కేంద్రాల్లో మే 26వ తేదీ నుంచి శిక్షణ ప్రారంభించగా ఈనెల 26తో 50 రోజుల శిక్షణ పూర్తవుతుంది. మిగిలిన 3వేల మందికి ఆగస్టు 2వ వారం నుంచి శిక్షణ ప్రారంభిస్తాం. రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమిస్తున్నాము. ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ లకు అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో అర్హత పరీక్ష నిర్వహించగా 3554 మంది ఎంపికయ్యారు. మరోసారి అవకాశం కల్పించాలన్న రెవెన్యూ సంఘాల అభ్యర్థన మేరకు ఈనెల 27న మరోసారి వీరికి అర్హత పరీక్ష నిర్వహిస్తున్నామని' మంత్రి వెల్లడించారు.



'గత ప్రభుత్వం నక్షా లేని గ్రామాలను గాలికి వదిలేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలలో ప్రయోగాత్మకంగా రీ సర్వేను విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. పైలెట్ గ్రామాలైన మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్‌లో 422 ఎకరాలు, జగిత్యాల జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) గ్రామంలో 626 ఎకరాలు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమాడు లోని 845 ఎకరాలు, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురులో 502 ఎకరాలు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ లో 593 ఎకరాలలో మొత్తం ఐదు గ్రామాలలోని 2988 ఎకరాలలో ఎలాంటి వివాదాలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో భౌతికంగా ఈసర్వే పూర్తిచేయడం జరిగింది. దీని వల్ల భూమి సమాచారం, పారదర్శకత, వివాద పరిష్కారం, భూ యాజమాన్యంలో స్పష్టత వస్తుంది. ఫలితంగా రైతులు, గ్రామీణ భూయజమానులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఈ సర్వే ఫలితాలను పరిగణనలోకి తీసుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని' మంత్రి పొంగులేటి చెప్పారు.

# ఆరుసార్లు కేబినెట్ ఆమోదం

## కాళేశ్వరంపై సీఎం చెప్పినవన్నీ అసత్యాలే

### కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన హరీశ్ రావు.. రచ్చ కాదు.. దమ్ముంటే అసెంబ్లీ పెట్టు

### నీ ఇష్టమున్న డేట్ డిసైడ్ చెయ్.. ఆరోజే వచ్చి చర్చిస్తాం

### మైక్ కట్ చేయొద్దు.. వాయిదా వేసుకొని పారిపోవద్దని సీఎంకు ఛాలెంజ్

**హైదరాబాద్, మహా:** కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఎదుట మాజీ మంత్రి హరీశ్ రావు శుక్రవారం విచారణకు హాజరయ్యారు. బీఆర్కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం, అలాగే అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని తెలిపారు. మిగిలిన వివరాలు ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వెల్లడించారు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు.

**అది కవర్ పాయింట్ ప్రజెంటేషన్..**


ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే... సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు.



# ఓటమిని అంగీకరించని స్ఫూర్తి అమెరికాది

## హైదరాబాద్ కేంద్రంగా 200 యూఎస్ కంపెనీలు

- అమెరికా – తెలంగాణల మధ్య వాణిజ్య సంబంధాలు మెరుగుపరచడానికి ప్రయత్నిస్తున్నాం
- రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు మీరు మద్దతు ఇవ్వాలి
- హైదరాబాద్ లో నిర్వహించిన అమెరికా స్వాతంత్ర్య వేడుకల్లో సీఎం రేవంత్



**హైదరాబాద్, మహా:** అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చాక ప్రపంచం పూర్తిగా మారిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో నిర్వహించిన అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అమెరికాతో తెలుగు ప్రజలకు స్నేహపూర్వక బంధం ఎంతో బలమైందన్నారు. అమెరికాలో తెలుగు భాష వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. 'ఓటమిని ఎప్పుడూ అంగీకరించని స్ఫూర్తి అమెరికాది. ఎల్లప్పుడూ బలమైన దేశంగా, అనేక అంశాల్లో ఒక సానుకూల మార్గంలో పరిష్కారాలను చూపగలిగింది. తెలంగాణ స్ఫూర్తి కూడా అమెరికా స్ఫూర్తికి ఎంతో సారూప్యత ఉంది. స్నేహాన్ని కోరుకోవడం, బంధాన్ని మరింత పటిష్టపరుచుకోవడం తెలంగాణ ప్రత్యేకత. 2008 లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటైంది.

**3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ..**

భారతదేశంతో దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో అమెరికా ఎంతో నిబద్ధతను ప్రదర్శించింది. అమెరికాతో తెలుగు ప్రజలకు ఉన్న స్నేహపూర్వకమైన బంధం ఎంతో బలమైంది. అమెరికాలో తెలుగు భాష వేగంగా అభివృద్ధి చెందుతోంది. హైదరాబాద్ కాన్సూల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ రెండు సంస్కృతుల మధ్య, ప్రజల మధ్య వాణిజ్యపరమైన సంబంధాలను పటిష్టపరచడంలో... ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారు. ఎంతో మంది విద్యార్థులు తమ కలలను నెరవేర్చుకోవడానికి ఇక్కడి నుంచి అమెరికా వెళుతున్నారు. అమెరికా - తెలంగాణల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపరచడానికి మేం ప్రయత్నిస్తున్నాం. తెలంగాణను 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా... 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ దార్శనికతకు కట్టుబడి మా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇందుకు మాకు అమెరికన్ల మద్దతు కావాలి అని' కోరారు.

# మహిళా సంఘాలకు అదిరిపోయే శుభవార్త


- **రూ.344 కోట్ల వడ్డీలేని రుణాలు రిలీజ్ చేసిన సర్కార్**
- **జులై 12 నుంచి 18 వరకు ఖాతాల్లో డబ్బులు జమ**

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలోని మహిళా సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. వడ్డీలేని రుణాల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు సెర్ప్‌కు ఆర్థిక శాఖ రూ.344 కోట్లు విడుదల చేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి. జులై 12 నుంచి 18 వరకు మహిళా సంఘాల ఖాతాల్లో వడ్డీలేని డబ్బులు జమ కానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలకు రూ.300 కోట్లు, పట్టణ మహిళా సంఘాలకు రూ.44 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది.

# సీఎం రేవంత్‌కు బీసీ సంఘాల కృతజ్ఞతలు

### ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో సీఎంను కలిసిన బీసీ నేతలు

### బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడంపై హర్షం



**హైదరాబాద్, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిశారు. సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఆర్ కృష్ణయ్యతో పాటు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ (టీజీఎండీసీ) ఛైర్మన్ ఈరవత్రి అనిల్, బీసీ సంఘాల ఇతర నాయకులు పాల్గొన్నారు.


# కవితను చూసి జనం నవ్వుకుంటున్నారు

- **బీసీ రిజర్వేషన్లు ఆమెకు ఏం సంబంధం?**
- **మేం చేసిన పనికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటి?**
- **కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని కవిత బీసీ పాట**
- **మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్**

**హైదరాబాద్, మహా:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కేబినెట్ తీసుకోవడం స్వాగతించే విషయం అని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని ఈ నిర్ణయం వెనుక ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆశయం ఉందన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అని మరోసారి నిరూపితమైందని బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందన్నారు. బీసీలకు 42 శాతం రి జ ర్వే ష న్లు కల్పించిన తర్వాతనే లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. ఇది బీసీలకు ఓ సువర్ణావకాశం అని దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీసీ రిజర్వేషన్లను 21 శాతానికి తగ్గించిన గత పాలకులు ఇవాళ మేమేదో ఘన కార్యం చేసినట్లు చెప్పుకుంటున్నారని అలాంటి నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.

**అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాలేదా?**

బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. మేము బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడం ఏంటని మండిపడ్డారు. 'కవిత కౌన్ కిస్కా హై..' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని కవిత బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ గాంధీ అజెండా, రేవంత్ రెడ్డి నిబద్ధతో సాధ్యమైందన్నారు. కవిత మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. అధికారంలో ఉండగా ఒక్కరోజు బీసీల గురించి మాట్లాడని మీకు అధికారం పోగానే బీసీలు గుర్తుకు వచ్చారా? అడుగడుగునా బీసీలను అణగదొక్కిన బీఆర్ఎస్ అధినేత కూతురు మీరు అని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడమేనని ఇందులో బీఆర్ఎస్, బీజేపీలకు ఎలాంటి భాగస్వామ్యం లేదని మండిపడ్డారు.



# మంత్రి ఇంట్లో బ్యాగ్‌లో నోట్ల కట్టలు..

## వైరల్‌గా మారిన దృశ్యాలు!

మహారాష్ట్రలో ఓ మంత్రి ఇంట్లో నోట్ల కట్టలు కలకలం సృష్టిస్తున్నాయి. ఆ మినిస్టర్ ఒకవైపు బెడ్ మీద కూర్చొని రిలాక్స్ అవుతుండగా.. మరొపక్క ఓ బ్యాగ్ కనిపించింది. అందులో కరెన్సీ నోట్లు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఈ దృశ్యాలు ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. మహారాష్ట్రలో అధికార కూటమిలో భాగమైన శివసేన పార్టీ నేత సంజయ్ శిర్సాట్ చిక్కుల్లో పడ్డారు. 2019 నుంచి 2024 మధ్యలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తనకు ఆదాయపన్ను శాఖ నోటీసులు అందాయని తాజాగా వెల్లడించారు. అంతలోనే ఒక వీడియో వెలుగులోకి వచ్చింది. దీనిని శివసేన మరోవర్గం (ఉద్ధవ్ ఠాక్రే వర్గం) నేత సంజయ్ రౌత్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. తన ఇంట్లో ప్రైవేట్ రూమ్‌లో కూర్చొని



శిర్సాట్ పొగ పీల్చుతూ ఫోన్‌లో మాట్లాడుతూ కనిపించారు. ఆయన పక్కనే ఓ బ్యాగ్ ఉందని.. అందులో నోట్ల కట్టలు కనిపిస్తున్నాయని ఆరోపించారు. ''ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చూస్తుంటే జాలేస్తుంది. తన పేరు గాల్లో కలిసిపోతుంటే ఇంకెన్నిసార్లు చూస్తూ ఉండిపోతారు..?' అని తన పోస్టులో రౌత్ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.

# బీసీల నోటికాడ ముద్ద లాక్కోవద్దు

## ఎవరూ అడ్డుపడొద్దు.. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యమయ్యాయి

### బీజేపీ బలహీన వర్గాలకు ఎప్పుడూ వ్యతిరేకమే.. ప్రతిపక్షాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

**హైదరాబాద్, మహా:** బీసీల నోటి వద్ద ముద్ద లాక్కోవద్దని విపక్షాలకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ బలహీన వర్గాలకు వ్యతిరేకమన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్తున్నామని తెలిపారు. కులగణన నుంచి రిజర్వేషన్ల పెంపు వంటివి చట్టం చేసి కేంద్రానికి పంపే వరకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రివర్గ సహచరులు అందరం కృషి చేశామని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ నుంచి 42 శాతం రిజర్వేషన్ల వరకు ఎక్కడా కాంగ్రెస్ పార్టీ తగ్గలేదని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే పంచాయతీ ఎన్నికలు ఆలస్యమయ్యాయని, ఎవరూ అడ్డుపడొద్దని మంత్రి పొన్నం విజ్ఞప్తి చేశారు.





# పెళ్లి చేసుకోను..

పెళ్లంటేనే భయమేస్తోందంటోంది హీరోయిన్ శృతిహాసన్. వివాహ సాంప్రదాయాన్ని గౌరవిస్తానని, కానీ తాను మాత్రం పెళ్లి చేసుకోకుండానే ఉండిపోతానని చెప్తోంది. తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శృతి హాసన్ మాట్లాడుతూ.. పెళ్లి పేరు ఎత్తితేనే నాకు భయం వేస్తోంది. వివాహ పద్ధతిని నేను గౌరవిస్తాను. కానీ, నాకు మాత్రం అది అవసరం లేదనిపిస్తోంది. గతంలో ఒకసారి నేను రిలేషన్‌లో ఉన్నప్పుడు పెళ్లి చేసుకునేవరకు వెళ్లాను. కానీ పెళ్లి కాకుండానే ఆ ప్రేమ బంధం ముక్కలైంది.

### దత్తత తీసుకుంటా

పెళ్లంటే ఇద్దరు మనుషులు ఏకమవడమే కాదు. భవిష్యత్తును పంచుకోవడం, జీవితాంతం ఒకరి బాధ్యతను మరొకరు తీసుకోవడం, పిల్లల్ని చూసుకోవడం.. ఇలా చాలా ఉంటాయి. పెళ్లంటే ఇష్టం లేదని నేను ఒంటరిగానే మిగిలిపోను. ఎప్పటికైనా తల్లి స్థానాన్ని పొందాలని ఎప్పుడూ అనుకుంటూ ఉంటాను. భవిష్యత్తులో పిల్లల్ని దత్తత తీసుకుంటానేమో.. చెప్పలేం! అప్పుడు నేను సింగిల్ పేరెంట్‌గా మాత్రం వారిని పెంచను. ఎందుకంటే పిల్లలకు తల్లిదండ్రుల ప్రేమ కచ్చితంగా అవసరం.

## సింగిల్

**అలా అని సింగిల్ పేరెంట్స్‌ను నేను తక్కువ చేయడం లేదు. వారిపై నాకు ప్రత్యేక గౌరవం ఉంది. ప్రస్తుతానికైతే నేను నన్ను మాత్రమే ప్రేమిస్తున్నాను అంటూ శృతి హాసన్ తను సింగిల్ అన్న విషయాన్ని చెప్పకనే చెప్పింది.. కాగా శృతి హాసన్ కొన్నేళ్లుగా ఆర్టిస్ట్ శాంతను హజారికతో ప్రేమాయణం నడిపింది. గతేడాది వీరిద్దరూ విడిపోయారు. సినిమాల విషయానికి వస్తే ఈమె ప్రస్తుతం రజనీకాంత్ కూలీ సినిమా చేస్తోంది. ఈ మూవీ ఆగస్టు 14న విడుదల కానుంది.**



# 56 ఏళ్ల హీరోతో మృణాల్ సినిమా..

తెలుగులో కొన్నే సినిమాలు చేసినప్పటికీ మృణాల్ ఠాకుర్ అభిమానుల్ని బాగానే సంపాదించుకుంది. కొన్నిరోజుల క్రితం ఓ విషయమై ఈమె తెగ ట్రెండ్ అయింది. సరే ఇవన్నీ పక్కనబెడితే తాజాగా ఓ హిందీ సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమైంది. తాజాగా చిత్ర ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. 56 ఏళ్ల హీరోతో ఈ మూవీలో రొమాన్స్ చేసినట్లు తెలుస్తోంది. 2010లో తెలుగులో 'మర్యాద రామన్న' సినిమా రిలీజైంది. రాజమౌళి దర్శకత్వం వహించగా కమెడియన్ సునీల్.. ఇందులో హీరోగా నటించాడు. పలు భాషల్లో ఇది రీమేక్ అయింది. హిందీలో అజయ్ దేవగణ్ 'సన్ ఆఫ్ సర్దార్' పేరుతో రీమేక్ చేశాడు. 2012లో ఇది విడుదలైంది. హిట్ అయింది. ఇప్పుడు దీనికి సీక్వెల్ సిద్ధం చేశారు. 'సన్ ఆఫ్ సర్దార్ 2' పేరుతో జూలై 25న రిలీజ్ చేయబోతున్నారు. తొలి పార్ట్‌లో సోనాక్షి సిన్హా హీరోయిన్ కాగా.. ఇప్పుడు మృణాల్ ఠాకుర్ హీరోయిన్. ట్రైలర్ విషయానికొస్తే.. పంజాబ్ నుంచి సర్దార్, స్కాట్లండ్ వెళ్తాడు. అక్కడ హీరోయిన్ కుటుంబానికి సాయం చేసే క్రమంలో ఓ సమస్యలో ఇరుక్కుంటాడు. తర్వాత ఏమైంది? ఆ ప్రాబ్లమ్ నుంచి ఎలా బయటపడ్డాడు అనేదే స్టోరీలా అనిపిస్తోంది. తొలి భాగంలానే దీన్ని కూడా కామెడీ ఎంటర్‌టైనర్‌గా తీశారు. ట్రైలర్ ఓకే ఓకే ఉంది. పెద్దగా మెరుపులేం లేవు. మరి థియేటర్లలో మూవీ ఏ మేరకు వర్కౌట్ అవుతుందో చూడాలి?

# యానిమల్ తృప్తి కొత్త మూవీ.. ట్రైలర్ చూశారా?



బాలీవుడ్‌లో మరో రీమేక్ రాబోతుంది. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా పరిచయమైన 'దఢక్' చిత్రానికి ఇప్పుడు సీక్వెల్ వస్తోంది. కాకపోతే ఇందులో హీరోహీరోయిన్లతో పాటు స్టోరీ కూడా పూర్తిగా మారిపోయింది. కాకపోతే మెయిన్ పాయింట్ మాత్రం దాదాపు అదే ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఇంతకీ ఇది ఏ మూవీకి రీమేక్? ట్రైలర్ ఉందనేది ఇప్పుడు చూద్దాం. మరాఠీలో వచ్చిన 'సైరాత్' సినిమా అదిరిపోయే హిట్. దాన్ని హిందీలో 'దఢక్' పేరుతో రీమేక్ చేశారు. తక్కువ కులానికి చెందిన ఓ అబ్బాయి.. పై కులానికి చెందిన అమ్మాయితో ప్రేమలో పడతాడు. తర్వాత వీళ్లిద్దరూ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారనేదే ప్లాట్ పాయింట్. ఆ మూవీ హిందీలోనూ హిట్ అయింది. ఇప్పుడు దీనికి సీక్వెల్ 'దఢక్ 2' తీశారు. ఆగస్టు 1న థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. ట్రైలర్ చూడగానే అరె ఈ స్టోరీ ఎక్కడో చూసినట్లు ఉందే అనిపించింది. తమిళంలో 2018లో 'పరియరుమ్ పెరుమాళ్' అనే మూవీ వచ్చింది. ఇప్పుడు దీన్నే హిందీలో 'దఢక్ 2' పేరుతో రీమేక్ చేశారు. ఒరిజినల్ ఆర్ట్ ఫిల్మ్ తరహాలో ఉంటుంది. రీమేక్‌కి వచ్చేసరికి మాత్రం కాస్త కమర్షియల్ టచ్ ఇచ్చారనిపిస్తోంది. ఇందులో సిద్ధాంత్ చతుర్వేది తక్కువ కులానికి చెందిన కుర్రాడిగా, 'యానిమల్' ఫేమ్ తృప్తి దిమ్రి పై కులానికి చెందిన అమ్మాయిగా నటించారు. ట్రైలర్ అయితే చూడటానికి బాగానే ఉంది. హీరోహీరోయిన్లుగా చేసిన సిద్ధాంత్, తృప్తి జంట మధ్య కెమిస్ట్రీ బాగానే వర్కౌట్ అయినట్లు కనిపిస్తుంది. మరి సినిమా ఏ మేరకు క్లిక్ అవుతుందో చూడాలి?

# కాలిపోతున్న పత్తి పంట.. తల దించుకున్న ధనుష్.. మరో ప్రయోగం!




కోలీవుడ్ హీరో ధనుష్ వెండితెరపై మరో కొత్త ప్రయోగం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కుబేర సినిమా భారీ బ్లాక్ బస్టర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకున్న ఈ టాలెంటెడ్ నటుడు.. తన తర్వాత సినిమా కోసం పూర్తి రూరల్ బ్యాక్ డ్రాప్ కథను ఎంచుకున్నాడు. సెన్సిటివ్ చిత్రాల ఫేమ్ విగ్నేష్ రాజా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ధనుష్ 54వ సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదలైంది. ఇందులో కాలిపోతున్న పత్తి చేనులో ధనుష్ తల దించుకొని ఉన్నాడు. ఫస్ట్ లుక్ చూస్తుంటే.. ఈ సినిమా కథ గ్రామీణ నేపథ్యంలో సాగుతూ.. రైతు కష్టాలను ప్రస్తావించనుందని అనిపిస్తుంది.ఇప్పటికే వేరు వేరు జానర్స్‌లో నటించి అలరించిన ధనుష్..ఇప్పుడు పూర్తిస్థాయి ఎమోషనల్ కథతో రాబోతున్నాడు. ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. వేల్స్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, థింక్ స్టూడియోస్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



# మా వాళ్లకు ఇప్పుడు అదే ధ్యాస

'బాహుబలి' రిలీజ్ తర్వాత పాన్ ఇండియా ట్రెండ్ బాగా పెరిగింది. ఈ క్రమంలో ఆర్ఆర్ఆర్, పుష్ప లాంటి తెలుగు సినిమాలతో పాటు కేజీఎఫ్ తదితర చిత్రాలు ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర కళ్లు చెదిరే వసూళ్లు సాధించాయి. హిందీ ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు బాలీవుడ్‌లో పరిస్థితి దారుణంగా తయారైంది. స్టార్ హీరోలు తీసిన సినిమాలు సరిగా ఆడట్లేదు. కొందరు సౌత్ దర్శకులు.. హిందీ హీరోలతో తీసిన జవాన్, యానిమల్ లాంటివి బ్లాక్ బస్టర్స్ అయ్యాయి.

ఈ క్రమంలోనే గత కొన్నాళ్లలో హిందీ నటీనటులు.. బాహాటంగానే సొంత ఇండస్ట్రీపై సెటైర్లు వేస్తున్నారు. ఇప్పుడు సీనియర్ నటుడు సంజయ్ దత్ కూడా అలాంటి కామెంట్స్ చేశాడు. 'కేజీఎఫ్' చిత్రంలో విలన్‌గా అలరించిన ఇతడు.. ఇప్పుడు 'కేడీ ది డెవిల్' అనే మరో కన్నడ మూవీలో కీలక పాత్ర పోషించాడు. తాజాగా ఈ చిత్ర టీజర్ రిలీజ్ చేశారు. హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ పెట్టారు. ఇందులోనే సంజయ్ దత్.. బాలీవుడ్ పరిస్థితి ఏంటో చెప్పేశాడు. ప్రస్తుతం మీరు దక్షిణాది సినిమాల్లో నటిస్తున్నారు కదా.. ఇక్కడి నుంచి మీ ఇంటికి ఏం తీసుకెళ్తారు? అని ఓ రిపోర్టర్ అడిగాడు. దీనికి బదులిచ్చిన సంజయ్ దత్.. 'మంచి సినిమాలు తీయాలనే ప్యాషన్‌ని బాలీవుడ్‌కి తీసుకెళ్తా. గతంలో మా దగ్గర మంచి సినిమాలు వచ్చేవి. అయితే ఇప్పుడు మా వాళ్లు.. కలెక్షన్, నంబర్లపై మాత్రమే దృష్టి పెడుతున్నారు. కానీ సౌత్‌లో అలా కాదు. ముఖ్యంగా తెలుగులో మూవీస్‌పై మంచి ప్యాషన్ కనిపిస్తోంది. అందుకే నాకు ఇక్కడ పనిచేయడం సంతోషంగా ఉంది' అని చెప్పుకొచ్చాడు. ప్రభాస్ 'రాజాసాబ్' మూవీలోనూ సంజయ్ దత్ కీలక పాత్రలో నటించాడు. ఆ చిత్రంతో పాటు తెలుగు సినీ పరిశ్రమతో తనకున్న అనుబంధాన్ని బయటపెట్టాడు. 'తెలుగులో చాలామంది నిర్మాతలు నాకు తెలుసు. వాళ్లతో కలిసి నేను పనిచేశాను. 1980ల నుంచి హైదరాబాద్ వస్తున్నాను. ఇక్కడి వాతావరణం, ఫుడ్ బాగుంటాయి. తెలుగులో ప్రభాస్‌తో సినిమా చేస్తున్నా. తెలుగు కూడా నేర్చుకుంటున్నాను. ప్రభాస్ నాకు ఫుడ్ ఎక్కువగా పెట్టేస్తున్నాడు' అని సంజూ చెప్పాడు. ఇతడు చెప్పిన దానిబట్టి చూస్తే బాలీవుడ్‌లో ఇప్పుడు ఎవరూ సరైన సినిమాలు తీయట్లేదని, ఈ విషయంలో టాలీవుడ్ చాలా బెటర్ అని అర్థం. ఓ రకంగా చూస్తే పరోక్షంగా సొంత ఇండస్ట్రీ పరువునే తీసేశాడు!

# అల్లు అర్జున్ మూవీలో రష్మిక.. ప్రతినాయిక పాత్రలో..?




'పుష్ప' ఫ్రాంచైజీలోని 'పుష్ప: ది రైజ్, పుష్ప: ది రూల్' సినిమాల తర్వాత హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మికా మందన్నా మరోసారి సిల్వర్ స్క్రీన్ షేర్ చేసుకోనున్నారనే టాక్ తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న సినిమాలో కథ రీత్యా ఐదుగురు హీరోయిన్లు నటించే అవకాశం ఉందని సమాచారం. ఈ చిత్రంలోని ఓ హీరోయిన్ పాత్రలో దీపికా పదుకోన్ నటించనున్నట్లుగా మేకర్స్ ఆల్రెడీ ప్రకటించారు. అధికారిక ప్రకటన అయితే రాలేదు కానీ... ప్రస్తుతం ముంబైలో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు మరో హీరోయిన్ మృణాల్ ఠాగూర్.

మిగిలిన ముగ్గురు హీరోయిన్స్ పాత్రల్లో రష్మికా మందన్నా, జాన్వీ కపూర్, భాగ్యశ్రీ భోర్సే, బాలీవుడ్ నటి ఆలియా. ఎఫ్ వంటి వారి పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే ఈ చిత్రంలో రష్మికా మందన్నా, జాన్వీ కపూర్‌ల పేర్లు దాదాపు ఖరారయ్యాయని సమాచారం. ఆసక్తికరమైన విషయం ఏంటంటే... ఈ సినిమాలో రష్మికా మందన్నాది రెగ్యులర్ హీరోయిన్ పాత్ర కాదట. ఆమె పాత్రకు ప్రతినాయిక ఛాయలు ఉంటాయని, కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌లలో కూడా రష్మిక కనిపిస్తారని, ఈ యాక్షన్ సన్నివేశాల కోసం ఆమె ప్రత్యేకమైన శిక్షణ తీసుకోనున్నారని టాక్. సన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం 2027లో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

# రెండో ప్రెగ్నెన్సీ సీక్రెట్‌గానే ఉంచాం.. వీడియో షేర్ చేసిన దేవర నటి





నటి చైత్ర రాయ్ గుడ్‌న్యూస్ చెప్పింది. తను మరోసారి తల్లి కాబోతున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేసింది. అందులో భర్త, కూతురితో కలిసి మెటర్నిటీ ఫోటోషూట్ జ్ఞాపకాలను పంచుకుంది. 'ప్రెగ్నెన్సీ విషయాన్ని కొంతకాలంగా మేము రహస్యంగానే ఉంచాం. ఇప్పుడు ఆ సీక్రెట్‌ను మీ అందరితో పంచుకోవాలనిపించింది. నాకు మరో బేబీ రాబోతోంది. నిశ్క శెట్టి అక్కగా ప్రమోషన్ పొందనుంది. రెండోసారి గర్భం దాల్చినప్పటి నుంచి మా మనసులు సంతోషంతో నిండిపోయాయి.

**సీరియల్స్ నుంచి సినిమాల్లోకి..**

మీ ప్రేమాభిమానాలు మాపై ఎప్పటికీ ఇలాగే ఉండాలి' అని క్యాప్షన్ జోడించింది. ఇది చూసిన అభిమానులు చైత్ర దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. చైత్ర దంపతులకు కూతురు నిష్క శెట్టి సంతానం. ఇప్పుడా పాపతో ఆడుకునేందుకు త్వరలోనే మరో బుజ్జాయి రానుందన్నమాట! కాగా కన్నడ బ్యూటీ చైత్ర.. అత్తారింట్లో అక్కాచెల్లెళ్లు, ఒకరికి ఒకరు, దటీజ్ మహాలక్ష్మి, రాధకు నీవేరా ప్రాణం సీరియల్స్‌తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాలోనూ యాక్ట్ చేసింది.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY N SREENIVAS RAO, PUBLISHED AT 1-9-18/4-1, RAMNAGAR X ROAD, HYDERABAD. PRINTED AT SRI MATHA PRINTERS,H NO 1-1-562/1,GANDHI NAGAR, HYDERABAD.
REGD NO : APTEL/2003/9316. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034